BHARATH SAMACHAR DIGITAL

13, డిసెంబర్ 2025, శనివారం

భారత్ సమాచార్

ఎన్నికల కక్షతో దాడి.. నలుగురు అరెస్ట్



భారత్ సమాచార్, నిజామాబాద్ జిల్లా: రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామ పంచాయతీ ఎన్నికల కక్షల నేపథ్యంలో జరిగిన హింసాత్మక ఘటనకు సంబంధించి నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏసీపీ శ్రీనివాస్ మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. నూర్ మసీద్‌లో ప్రార్థనల అనంతరం సర్పంచ్ అభ్యర్థి రిజ్వానా బేగానికి మద్దతు ఇవ్వలేదనే కారణంతో ఇబ్రహీం, అబూబకర్, వాజిద్, ఆవేజ్‌లు ముందస్తు ప్రణాళికతో హుండాయ్ వెర్నా కారులో వచ్చి జామీలుద్దీన్, అఫ్సర్, ఫైమద్‌లపై కత్తులు, ఇనుప రాడ్‌తో దాడి చేసి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనలో మారణాయుధాలు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

© 2025 Bharath Samachar